నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం 21, జనవరి 2024




## గత ప్రభుత్వ ప్రాజెక్టుల పై చర్చించిన మంత్రి పొంగులేటి

- ప్రజాపాలన దరఖాస్తులు పరిశీలించి అర్హులకు ప్రభుత్వ పథకాల అమలు చేస్తాం
- సమీక్ష సమావేశం లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి




# 4గురికి 14 రోజుల రిమాండ్

-అడవి గేదే మృతి చెందిన ఘటనలో 6గురి ప్రమేయం
- 4గురిని పట్టుకున్న అటవీశాఖాధికారులు, మరో ఇద్దరు పరార్
- పంట రక్షణ కోసమే కరెంటు అమర్చారంటున్న వైనం



2 లో..

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండల పరిధిలోని రేగళ్లపాడు గ్రామంలో అడవి దున్న మృతి చెందిన సంఘటనలో నలుగురు నిందితులకు సత్తుపల్లి సివిల్ జడ్జి 14 రోజుల రిమాండ్ విధించారు. భైంసా మృతి చెందిన సంఘటనలో ఆరుగురు సభ్యులు ఉన్న మరో ఇద్దరు పరారయ్యారని అటవీ శాఖ డివిజన్ అధికారిణి మంజుల తెలిపారు. శనివారం స్థానిక అటవీశాఖ కార్యాలయంలో రేంజ్ అధికారిని స్నేహలత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంజుల మాట్లాడుతూ పంట రక్షణ కోసం అడవి పందులను నియంత్రించడానికి పంట పొలాల చుట్టూ విద్యుత్ ఏర్పాటు చేశారని, ఆ విద్యుత్ తీగలకు తగిలి అడవి గేదె మృతి చెందిందన్నారు.

## హోలీ స్పిరిట్ ఫెలో షిప్ ఆధ్వర్యంలో బైబిల్ ఎగ్జామ్


2 లో..



## జ్యువెలర్స్ షాప్ ను ప్రారంభించిన నందిని


2 లో..

**ఖమ్మం సూర్యప్రతినిధి.**
ఖమ్మం నగరంలో పి ఎం జె జ్యువెలర్స్ షాపుని శనివారం తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని ప్రారంభించారు

## వాహన నెంబర్ ను ట్యాంపరింగ్ చేసి రోడ్లపై తిరుగుతున్న వ్యక్తులపై చీటింగ్ కేసులు నమోదు




2 లో..

**ఖమ్మం సూర్య బ్యూరో** ఉద్దేశపూర్వకంగా నంబర్ ప్లేట్ లో ఉన్న లెటర్స్ ను తొలగించి నగరంలో చక్కర్లు కొడుతున్న పలువురిపై చీటింగ్ కేసులను నమోదు చేసిన్నట్లు ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ సారంగపాణి తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నగరంలో నిబంధనలు అతిక్రమించి నడుపుతున్న వాహనాలపై నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ తనిఖీలో భాగంగా నెంబరు లేకుండా, ట్యాంపరింగ్ చేసిన, రిజిస్టర్ లేని వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఖమ్మంలో గంజాయి స్వాధీనం

- ఖమ్మం పోలీసులు, టాస్క్ ఫోర్స్ జాయింట్ ఆపరేషన్ తో నిందితుల అరెస్ట్
- పోలీస్ అధికారులను అభినందించిన ఖమ్మం సి.పి సునీల్ దత్



- 9 మంది నిందితులు..
-8 కేజీల గంజాయి..
ఒక స్కూటీ ,7 మొబైల్ ఫోన్లు సీజ్...



# ఆరు గ్యారెంటీ లపై ప్రభుత్వం దృష్టి సారించాలి..వేములకొండ



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..
తెలంగాణ ప్రజలకు ఎన్నికల ముందు మెనోపేస్ట్ లో పెట్టిన ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభత్వం అమలు చేయాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి వేములకొండ.రమేష్ ప్రభుత్వానికి కోరారు.మండలం గోబ్బ గుర్తి గ్రామంలో శనివారం పార్టీ సంవేశాన్నినిర్వహించారు.ఈ సందర్భంగా హాజరైన రమేష్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ... సమస్యలపై పోరాటాలు,పార్టీ నిర్మాణ%శీ%, సభ్యత్వాలపై దృష్టి పెట్టాలని కార్యకర్తలకు సూచించారు.రాష్ట్రములో ఈప్రభుత్వం ఉన్న ప్రజా సమస్యల పరిస్కారం కోసం సీపీఐ పార్టీ ఎప్పుడు పోరాడుతునే ఉంటుందని అన్నారు.గత టి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడం వల్ల ప్రజలు టి ఆర్ ఎస్ ను ఓడించారని గుర్తు చేస్తూ సిపిఐ పార్టీ మిత్రపక్షం అయిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి అని ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని వంద రోజుల్లో పూర్తి చేసి ప్రజలకు బహుమతిగా ఇవ్వాలని కోరారు.బడుగు బలహీన దళిత గిరిజన కార్మిక వర్గాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని,వర్షాకాల సమయంలో రోడ్లపై నీళ్లు రావడం వల్ల ప్రజల రాక పోకలకు ఇబ్బందులు పడుతున్నారని తీగలబంజర సమీపంలోని పగిడేరు బిడ్జి నిర్మించుటకు,అదే విధంగా పలుగ్రామాలలో సమస్యలు పరిష్కరించుటకు స్థానిక ఎం ఎల్ ఏ చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు పాపగంటి సుదర్శన్ దుబ్బనబోయిన శేషయ్య దుబ్బనబోయిన వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్నేటి నదిపై చెక్ డ్యాములు నిర్మించండి...

## –డిప్యూటీ సీయం మల్లు భట్టి విక్రమార్కను కలిసిన పందిళ్ళపల్లి కాంగ్రెస్ నాయకులు....



సూర్య మేజర్ న్యూస్, జనవరి 20:
డిప్యూటీ సీయం, రాష్ట్ర ఆర్థిక, విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్కను శనివారం మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ ప్రజా భవన్ లో కలిశారు. పంగ్రేడుపల్లి వద్ద మున్నేరుపై నిర్మించ తలపెట్టిన చెక్ డాం వల్ల విలువైన భూములతో పాటు రెండు పంటలు పండే పంట భూములు పనికిరాకుండా పోయే ప్రమాదం ఉందని బట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లారు. కాలువ కాకుండా మున్నేరుపై మూడు ప్రాంతాల్లో చెక్ డాం ఏర్పాటు చేసి నీరు నిల్వ చేయడం వల్ల పంటలతోపాటు పశుపక్షాదులకు నీటి సమస్య తీరుతుంది అన్నారు. అంతేకాకుండా పందిళ్ళపల్లి నుండి నామవరం, పందిళ్ళపల్లి నుండి మున్నేరు శివాలయం అంజనాపురం నుండి రైల్వే ట్రాక్ వరకు బిటి రోడ్డు నిర్మించాలని కోరారు. గ్రామంలోని అంతర్గత సిసి రోడ్లు, సైడు కాలువలు మంజూరు ,చెరువు తూములను మరమ్మత్తులు చేయించాలని భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన డిప్యూటీ సీఎం సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇను కుల్ల నాగసూరారెడ్డి, లింగం రాంబాబు, మేకల తిరుపతి, ఇనుకుల్ల బ్రహ్మారెడ్డి ,ఇనుకుల్ల సీతారాం రెడ్డి, దేవరపల్లి సుధాకర్ రెడ్డి, కిలారు వెంకటేశ్వర రెడ్డి, కొండపరెడ్డి సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

# కోయచలక గ్రామంలో ఎమ్మెల్సీ ఓట్ల నమోదు



రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్
జనవరి 20 రఘునాథపాలెం మండలం కోయచలక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంఎల్ సి ఓటు నమోదు కార్యక్రమం జరుగుతుంది ఎమ్మెల్సీ ఓటుకి కావాల్సిన జిరాక్స్1 డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికెట్ 01-11-2020 వరకు పాస్ అయి ఉండాలి 2 ఆధార్ కార్డు 3 ఓటర్ ఐడి కార్డు 4 పాస్ ఫొటోస్ 2 తీసుకొని వచ్చి ఎమ్మెల్సీ ఓటు దరఖాస్తు చేసుకోవలసిందిగా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రవ ంలో గ్రామ ఉపసర్పంచ్ చెరుకూరి పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు మాదంశెట్టి హనుమంతరావు, చెరుకూరి ముత్తయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకూరి సీతారాములు, మాదంశెట్టి సీతారాములు, అమరం అప్పారావు, మడుపు వీరభద్రం, చెరుకూరి శ్రీనివాసరావు, అమర%శీ% సత్యనారాయణ, చెరుకు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్యను వెంటనే పరిష్కరించాలి సిపిఐ ఆధ్వర్యంలో

## –ట్రాఫిక్ సి ఐ కి వినతి పత్రం




సూర్య మేజర్ న్యూస్
ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో రోజు రోజుకి ట్రాఫిక్ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు ప్రధానంగా హాస్పిటల్స్ వల్ల ట్రాఫిక్ జామ్ అయి తుంది ఫుట్ పాత్స్ అన్ని కబ్జాకు గురైంది బోర్డులు షాపుల వారు వాళ్ల ఉపయోగించుకుంటున్నారు సామాన్య ప్రజలు రోడ్డు మీద నడవాల్సి వస్తుంది సెల్లార్లన్నీ షాపులకు వినియోగించుకుంటున్నారు దీంతో పార్కింగ్ కి ప్లేస్ లేక రోడ్లపై వాహనాలు ఆపుతున్నారు ఎటువంటి పార్కింగ్ ప్లేస్ లేని వారికి పర్మిషన్ ఎలా ఇస్తున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం ప్రశ్నించారు షాపింగ్ మాల్ వారికి పార్కింగ్ ప్లేస్ లేదు ప్రధానంగా ప్రైవేట్ హాస్పిటల్స్ ఉన్న ప్రాంతాల్లో సామాన్య ప్రజలు నడిచి వెళ్లే పరిస్థితి కూడా లేదు ఎక్కడైనా ఒక నిమిషం బండి ఆగితే కిలోమీటర్ దూరం వరకు ట్రాఫిక్ జామ్ అవుతుంది అందుకోసమే అధికారులు ఫుట్పాత్లను ప్రజలు నడిచే విధంగా చూడాలని సెల్లార్లు పార్కింగ్ కు ఉపయోగపెట్టాలని పార్కింగ్ ప్లేస్ లేని మాల్స్ లకు హాస్పిటల్కు పరిమిషన్ ఇవ్వద్దని ప్రజలు ఇబ్బందులను గుర్తించి తక్షణమే చర్యలు చేపట్టాలని పార్కింగ్ కోసం ప్రభుత్వ స్థలాలను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివరెడ్డి త్రీ టౌన్ ఏరియా కార్యదర్శి నూనె శశిధర్ భూక్య రవీందర్ జ్వాలా నరసింహారావు డి శేఖర్ ఎస్.కె రెహమాన్ ఎండి రహ్మాన్ డి సురేష్ ఎండి హనీఫ్ తది తరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు చీరలు పంపిణీ




వైరాసూర్యమేజర్ న్యూస్:ః
వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేయాలని ఉద్దేశంతో గుర్రం విశిష్ట గుర్తింపు గా జీ.వి మాల్ వారి ఆధ్వర్యంలో వి గలశిష్ట ఫౌండేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని వ్యవస్థాపకులు గుర్రం సీతా కుమారి భర్త శ్రీనివాసరావు, గుర్రం సుమతి తెలియజేసినారు. లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అధ్యక్షతన స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు గుర్రం విశిష్ట పుట్టినరోజును పురస్కరించుకొని వైరాలోని నిరుపేద వృద్ధులకు 12500 రూపాయలు విలువచేసే చీరలు పంపిణీ చేస్తూ వారు మాట్లాడినారు వైస్ డిస్టిక్ గవర్నర్ 2 నంబూరు మధు మాట్లాడుతూ విశిష్ట ఫౌండేషన్ స్థాపించిన నాటినుండి వైరా మండలానికి ఎంతో అనుబంధం ఉందని వారి సహకారంతో వివిధ పాఠశాలలకు వివిధ రకాల సేవా కార్యక్రమాలు మౌలిక వసతులు రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరిగిందని విశిష్ట ఫౌండేషన్ వారిని అభినందించినారు.. క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు మాట్లాడుతూ విశిష్ట ఫౌండేషన్ నిర్వాహకులు ఆర్థికంగా ఎదిగినప్పటికిని మానవత దృక్పథంతో మానవతా విలువలను కాపాడుతూ నిరుపేదల మధ్య విశిష్ట పుట్టినరోజులు చేసుకోవటం సంతోష్ దాయకమని అన్నారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు, గుర్రం సీతాకుమారి, గుర్రం సుమతి, చింతోజు నాగేశ్వరరావు,కొల్లా రాంబాబు, మరికంటి రాంగోపాల్, రాయపూడి నారాయణ, మచ్చ రామారావు,గద్దె నీరజ, చెరుకూరి శ్రీనివాసరావు, శీలం పిచ్చిరెడ్డి, తాటికొండ రాము, వాడపల్లి జ్యోతి వృద్ధులు పాల్గొన్నారు.

# ఏన్కూర్ ఎంపీడీవోగా వేణుమాధవ్

ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్ :



ఏన్కూర్ ఎంపీడీవో గా వేణుమాధవ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గత ఏడాది ఇక్కడ ఎండిఓగా పనిచేసిన ఆయన సుమారు నాలుగు నెలలు క్రితం డిప్యూటేషన్ పై ఖమ్మం డి ఆర్ డి ఓ కార్యాలయంలో విజిలెన్స్ అధికారిగా వెళ్లారు. తిరిగి ఎంపీడీవో గా ఏన్కూర్ కు బదిలీపై వచ్చారు. ఎండిఓ గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఏన్కూర్ లోని సంపద వనాలనుపరిశీలించారు. కలుపు మొక్కలను తొలగించి మొక్కల రక్షణకు తగిన చర్యలు తీసుకొవాలని అన్నారు. అనంతరం ఏన్కూర్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటర్ నమోదు సవరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని ఎండిఓ వేణుమాధవ్ కోరారు.

# ప్రైవేట్ ఆస్పత్రుల తనిఖీ



ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్.
ఏన్కూర్ లోని ప్రైవేట్ ఆసుపత్రులను క్లీనింక్ లను, ల్యాబ్ లను శనివారం స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ బి రాములు తనిఖీ చేశారు. ప్రథమ చికిత్స కేంద్రాలు, రక్త పరీక్ష కేంద్రాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, ఆర్ఎంపి సర్టిఫికెట్లు తదితర వాటిని తనిఖీ చేయగా ఒకటి,రెండు చోట్ల తప్ప వేరే వారి దగ్గర ఎటువంటి ఆధారాలు లేకుండానే వైద్యం చేస్తున్నారని ప్రభుత్వ వైద్యాధికారి బి రాములు తెలిపారు.

# రైల్వే హమాలీలకు తీరని లోటు

## - లింగనబోయిన వెంకటేశ్వర్లు మృతదేహానికి
## - నివాళులర్పించిన తుమ్మల యుగంధర్

**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**

జనవరి 20 రఘునాథపాలెం మండలం పాపటపల్లి గ్రామం రైల్వే హమాలీ యూనియన్ అధ్యక్షులు లింగనబోయిన వెంకటేశ్వర్లు మరణించిన విషయం తెలుసుకొని వారి భౌతిక గాయానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన డాక్టర్ తుమ్మల యుగంధర్ ఈ కార్యక్రమంలో తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ రైల్వే హమాలి యూనియన్ నాయకులు మరణించడం హామాలి యూనియన్ తీరని లోటనీ, మంచి నిబద్ధత కలిగిన మంచి నాయకుడని వారి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్ని వారికి నా శ్రద్ధాంజలి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తుమ్మల యుగంధర్ అభయమిచ్చారు ఈ




కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ పాపటపల్లి కాంగ్రెస్ నాయకులు, బోయినపల్లి లక్ష్మణ్ గౌడ్, ఐ ఎన్ టియుసి నగర హమాలి అధ్యక్షులు కలముల భద్రయ్య, తగరం రవీందర్, కామిని నాగేశ్వరరావు, కొండపర్తి నాగేశ్వరరావు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సర్పంచుల సం(గ)తేంటి???

## -మరో పది రోజులు ముగియనున్న పాలకవర్గాల గడువు

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

గత ప్రభుత్వ వైఖరి కారణం అంటోన్న అధికార పార్టీ. 90 శాతం టిఆర్ఎస్ మద్దతు దారిలో ఉండటంతో దిక్కుతోచని స్థితి. దాదాపు రెండేళ్లుగా విడుదల కానీ రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు. నాలుగు నెలలుగా 15వ ఆర్థిక సంఘం నిధులు కూడా పెండింగ్ లోనే రెండేళ్ల నుంచి క్లియర్ కానీ ఉపాధిపథకం పనుల బిల్లులు. ప్రతి పంచాయతీలో ఐదు లక్షల నుండి20 లక్షల వరకు పెండింగ్ బిల్లులు. వర్కర్లకు అందని వేతనాలు. ట్రాక్టర్లకు డీజిల్ కూడా కొనలేని పరిస్థితి పంచాయతీలకు నిధులు రాక ప్రజాప్రతినిధులు పరేషాన్ లో ఉన్నారు. దీనికి తోడు రాజకీయ రంగ ప్రవేశం వారిని కృంగదీస్తోంది. అసలే పాలన గడువు ముగియనుండటంతో పెండింగ్ బిల్లులా సంగతి ఏంటని సర్పంచులు వాపోతున్నారు. ప్రస్తుత అధికార పార్టీ వారు గత ప్రభుత్వ వైఖరి వల్లే ఈ దుస్థితికి కారణం అంటుండగా. ప్రతిపక్ష బీఆర్ఎస్ వారు మాత్రం పెండింగ్ బిల్లు ఇచ్చేదాకా పోరాటం చేస్తామంటుండటం గమనార్హం. ఒకపక్క పెండింగ్ బిల్లులు రాక.. మరో పక్క పాలన గడువు తీరిపోనుండటం ఇంకోపక్క రాజకీయం చూసి చోటు చేసుకోవడంతో సర్పంచుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. పెండింగ్ బిల్లులు వచ్చే పరిస్థితి కనిపించకపోవడంతో సర్పంచులు ఆందోళన వ్యక్తం అవుతుంది ఈ దుస్థితికిగత ప్రభుత్వం వైఖరి కారణమని అధికార పార్టీ




నేతలు ప్రకటిస్తుంటే బిల్లు ఇవ్వకపోతే ఆందోళన చేస్తామని ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు పేర్కొంటున్నారు. 90 శాతానికి పైగా టిఆర్ఎస్ కు చెందిన వారే ఉండటంతో పార్టీ అధికారంలో ఉన్న సమయంలో బిల్లుల కోసం నిలదీయలేకపోయామని ఇప్పుడు సర్పంచులు లోన మదన పడుతున్న పరిస్థితి నెలకొని ఉంది. మరో పక్క కొత్త గవర్నమెంట్ రావడంతో ఆశావాహులు సర్పంచ్ ఎన్నికలకోసం ఎదురుచూస్తున్నారు. ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో గ్రామపంచాయతీల లో ప్రజలు అయోమయంలో ఉన్నారు.

# మోటాపురంలో మట్టి తరలింపు వివాదం...!

## -కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని మోటాపురం గ్రామపంచాయతీ లో సీసీ రహదారులకు ప్రభుత్వ రహదారి వెంట మట్టి తవ్వకాలు చేపడుతున్నారని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ రోడ్ల కు గతంలో మట్టి పోయకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేయటంతో ఇటీవల గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శనివారం గ్రామంలోని రహదారి వెంట ఉన్న ప్రభుత్వ భూమి ని తరలిస్తుండటంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.మట్టి తవ్వకాల వలన గుంతలు పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆరోపించారు. రోడ్డు పక్కనే తవ్వి,మట్టి పోయటం పై అధికారులకు ఫిర్యాదు చేశారు.విచారణ చేసి తవ్విన చోట మట్టి తో పూడ్చాలని డిమాండ్ చేశారు.అలాగే రహదారి బిల్లులను వెంటనే రికవరి చేయాలని కోరారు.కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన వారితో సొసైటీ డైరెక్టర్ బొల్లినేని వెంకటేశ్వరరావు,గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు బి శ్రీనివాస్, రావెళ్ళ





కృష్ణారావు,ఏలూరి సురేష్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన పశు వైద్య శిబిరం

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండలం లోని చెన్నారం గ్రామంలో జిల్లా పశుగణాభి వృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ వారి సౌజన్యంతో చెన్నారం లో గోపాలమిత్ర పవు వైద్య శిబిరం ను నిర్వహించారు. పశువులకు టీకాలు, లేగదూడలకు నట్టల నివారణ మందు పంపిణీ, గర్భకోశ వ్యాధులకు చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్.బీ.శ్రీనివాసరావు మాట్లాడుతూ... రైతులకు పశు వైద్య సేవలు మరింత చేరువలో అందించేందుకు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారని అన్నారు. గోపాలమిత్ర ల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్.టి.సంజయ్ రెడ్డి, సొసైటీ చైర్మన్ నాగేశ్వరరావు, చింతనిప్పు సైదులు, భాస్కరావు, బండారుపల్లి వెంకటేశ్వర్లు, గోపాలమిత్ర లు తాజ్ నాగరాజు, పాండురంగయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం సెలవు దినంగా ప్రకటించాలి

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



హిందువుల ఆరాధ్య దైవం అయినా అయోధ్య లో రామ్ లాల ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభోగంగా 22/1/2024 జరుతువుంటే ప్రతిఒక్కరు తిలకించేలా కేంద్ర ప్రభుత్వం ఉద్యోగస్తులకు సెలవు ప్రకటించి న విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయకు సెలవు ప్రకటించాలని హిందూ సంఘాలు అయినా విశ్వాహిందుపరిషత్ భజరంగ్ దళ్ రాష్ట్రీయ స్వయం సేవక్ బీజేపీ సామాజిక సమరసత తదితర శాఖ లు రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు రామారావు భూక్యా శ్రీను నాయక్ భాస్కర్ నాయక్ రూర్పుల కృష్ణ నాయక్ పోలూరి రామచంద్రయ్య కొమ్మినేని భద్రయ్య భాగం రంగారావు కొంగర రంగారావు అమిరినేని దయానంద్ నాగుబండి హనుమంతరావు కర్లపాటి రాజు జాలే శ్రీను వేముల వెంకట్ రాయల రమణయ్య గుగులోత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన నవోదయ ప్రవేశపరీక్ష



**మధిర :సూర్య (మేజర్ న్యూస్)**

జవహర్ నవోదయ విద్యాలయం 2024-25 విద్యా సంవత్సరంలో ఆరో తరగతిలో ప్రవేశం కోసం శనివారం జరిగిన అర్హత ప్రవేశ పరీక్ష మధిర లో ప్రశాంతంగా జరిగినట్లు ఎంఈఓ వై ప్రభాకర్ తెలిపారు. మధిర పట్టణంలో నవోదయ ప్రవేశ పరీక్ష కోసం ఒకే ఒక కేంద్రంగా టివిఎం స్కూల్లో ఏర్పాటు చేశారు.

ఈ నవోదయ ప్రవేశ పరీక్షలో 169 మంది విద్యార్థులకు గాను 130 మంది హాజరయ్యారని ఆయన తెలిపారు. ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసేయందుకు సహకరించిన విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులను కు ఇన్విజిలేటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# అడ్డగోలు పార్కింగ్

- విశాలమైన రోడ్లు ..ఇరుకు సందులుగా
- అవస్థలు పడుతున్న పాదాచారులు,ప్రజలు
- పార్కింగ్ వెసులుబాటు ఉన్నా పట్టించుకోని వ్యాపారస్థులు
- ఇష్టారీతిన వ్యవహరిస్తున్న వాహనదారులు

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలో రోజు,రోజుకు ట్రాఫిక్ ఇబ్బందులు విపరీతంగా పెరిగి పోతున్నాయి. పాదాచారులు ఇంటి నుండి, బయటకు వచ్చి రోడ్డుపై అడుగు పెట్టాలంటే బిక్కుబిక్కుమంటున్నారు. వాహనదారులు రోడ్లపై వాయువేగంతో వాహనాలు నడపడం ఒక ఎత్తు అయితే, వాహనాలను అడ్డగోలుగా పార్కింగ్ చేసి పక్కవారిని తీవ్ర ఇబ్బందులు పెట్టడం మరో ఎత్తు అవుతుంది. ప్రధాన రహదారికి అనుసంధానంగా ఉన్న లలిత కుమారి హాస్పిటల్ రోడ్, యాక్సిస్ బ్యాంక్ రోడ్డు, కాకర్లపల్లి రోడ్డు, సిద్ధారం రోడ్, వేంసూరు రోడ్డు, బస్టాండ్ ఇన్ గెట్ ,అవుట్ గెట్ , పోస్ట్ ఆఫీస్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనదారుల అడ్డగోలు పార్కింగ్తో పట్టణం అస్తవ్యస్తంగా మారిపోతుంది. ముఖ్యంగా యాక్సిస్ బ్యాంక్ రోడ్డులో అండర్ గ్రౌండ్ పార్కింగ్ సదుపాయం ఉన్నా కూడా దానిని వినియోగించకుండా, అక్కడ వ్యాపారం నిర్వహిస్తున్న వారు చోద్యం చూస్తుండడంతో వాహనదారులు రోడ్డుకు అడ్డంగా వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు.ఆ దారిలో పలు ఆసుపత్రులకు వస్తున్న రోగులు నడిచే దారి లేక నానా అవస్థలు పడుతున్నారు.అదేవిధంగా సిద్దారం రోడ్డు,కాకర్లపల్లి రోడ్డులో కూడా ఇదే పరిస్థితి ఉంటుందని అధికారులు పరిస్థితులను చూస్తున్నా కూడా స్పందించకపోవటం చూస్తుంటే





వ్యాపారులకు,అధికారులకు మధ్య ఏదో లాలూచి నడుస్తుందనే అనుమానం కలుగుతుందంటున్నారు. చిరు వ్యాపారులపై జులుం ప్రదర్శించే వ్యాపారులు ప్రధాన రాహదారులలో నడుస్తున్న బ్యాంకులు,రెస్టారెంట్లు,ఆసుపత్రుల వద్ద వాహనాల అడ్డగోలు పార్కింగ్ లపై చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నిస్తున్నారు.ఉదయం వేళ్ళలో విశాలంగా ఉన్న రోడ్లు 10 గంటల నుండి తీవ్ర రద్దీగా మారటం,రాంగ్ రూట్ లలో రావటం, రింగ్ సెంటర్ లో గల సిగ్నల్ ని పట్టించుకోక పోవటం,రింగ్ సెంటర్ వద్ద గల ముఖ్యమైన షాపులకు పార్కింగ్ ఏరియా లేకపోవటం తదితర కారణాలతో విశాలమైన రోడ్లు ,ఇరుకు సందులుగా మారుతున్నాయి.ఇప్పటికైనా చిరు వ్యాపారులపై జులుం ప్రదర్శిస్తున్న అధికారులు బడా వ్యాపారులపై చర్యలు తీసుకుని వాహనాల పార్కింగ్ ను సరైన ప్రదేశాలలో చేసేలా చూడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మానవ హక్కులు, చట్టాలపై కలిగి ఉండాలి - ప్రిన్సిపల్ అనిత

- చట్టాలపై అవగాహన సదస్సు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో పెనుబల్లి జూనియర్ కళాశాల నందు మానవ హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పెనుబల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఏ అనిత అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత విద్యతోపాటు మానవ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమానికి జాతీయ మానవ హక్కుల వ్యవస్థాపక చైర్మన్ దొడ్డపాటి దాసు ముఖ్య అతిథిగా హాజరై మానవ హక్కులు వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం, ఫోక్స్ చట్టం, సమాచార హక్కు చట్టాలను, విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఇతర చట్టాలపై కూడా విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అరవింద్ బాబు, లైబ్రరియన్ కే. గురవయ్య, సతీష్ చంద్ర, కాసారావు, దుర్గ, రత్నాకర్, భాస్కర్ రావు, నాగేశ్వరావు, శేషగిరిరావు, ప్రమీల, జ్యోతి, పూజిత పాల్గొన్నారు.

# టీపీటీఎఫ్ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలి

-సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి.వెంగళరావు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఫిబ్రవరి 11,12 తేదిలలో జరిగే టీపీటీఎఫ్ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక మహాసభల ను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి.వెంగళరావు పిలుపునిచ్చారు.శనివారం మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీఓ కె.జమలారెడ్డి,ఎమ్ఈవో ఎన్.వి.కృష్ణారావు లు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంగళరావు మాట్లాడుతూ...ఈ సభలకు మంత్రులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు,సీతక్క, ప్రొఫెసర్ కోదండరామ్ లు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.సభ కు సంఘాలకు అతీతంగా అందరూ హాజరు కావాలని కోరారు.విద్యాభివృద్ధి కి ఈ మహాసభలు ఉపయోగపడుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు టి.గోవిందరావు, యం.రవికిషోర్.పెద్ది జగన్నాధం, హనుమంతరావు..రామారావు,వీరభద్రం,భాగ్యలక్ష్మి,మధురమణి పాల్గొన్నారు.

# చీడపీడలతో మిరప పంటకు తీవ్ర నష్టం

- మిరప రైతుల ఆదుకోవాలని విజ్ఞప్తి




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

మిరప పంటను సాగు చేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠ్రావు డిమాండ్ చేశారు. మిరప పంట సాగు చేసిన రైతులు పంటకు పట్టిన చీడపీడ లతో మిరప సాగు తీవ్ర నష్టాలు పాలైందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విట్టల్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. పెనుబల్లి మండల జనరల్ సమావేశం సీనియర్ నాయకులు తాండ్ర రాజేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చలమాల మాట్లాడుతూ మిరప పంట సాగు చేసి నష్ట పోయిన రైతులను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. పెనుబల్లి మండలంలో తోపాటు ఇతర మండలాల్లో కూడా ఈ సంవత్సరం మిరప సాగు గణనీయంగా పెరిగిందని కౌలుకు తీసుకొని మిరప సాగు చేసిన రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా తయారయింది అన్నారు. ఎకరాకు 50 వేల నుండి 70 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతుకు కనీసం కూలీల ఖర్చులు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా వైరస్ సోకి పంట ఎన్ని పురుగు మందులు వాడినా ఫలితం కనిపించలేదని అన్నారు. ఉపాధి హామీ పథకంపనుల ద్వారా వ్యవసాయ కూలీలకు, 200 రోజులు పని కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, చలమాల నరసింహారావు, సండే సత్యం, గుడిమెట్ల బాబు, నాగమణి , తడకమళ్ళ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు,

# సర్పంచ్లకు బకాయిపడిన బిల్లుల్ని వెంటనే విడుదల చేయాలని

- కేటీఆర్ డిమాండ్ చేయడం హాస్యాస్పదం
- కాంగ్రెస్ నాయకులు మాధంశెట్టి హనుమంతరావు



**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**

జనవరి 20 రఘునాథ పాలెం మండలం పలు గ్రామపంచాయతీ గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచ్ లకు వందల కోట్ల రూపాయలు గత ప్రభుత్వం బకాయిపడిన విషయం రాష్ట్ర ప్రజలందరికి తెలిసిందేనని కాంగ్రెస్ పార్టీ రఘునాథపాలెం మండల నాయకులు మాధంశెట్టి హనుమంతరావు చెప్పారు అప్పులు చేసి ఇల్లాలి పుస్తెలను సైతం తెగనమ్మి అభివృద్ధి పనులు పూర్తి చేసిన సర్పంచ్ లు ప్రభుత్వం నుంచి బిల్లుల సొమ్ము తిరిగి రాకపోవడంతో తీవ్ర మనోవేదన చెందుతున్నారన్నారు బకాయిపడిన బిల్లులను విడుదల చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేయడంతో సుమారు 80మంది సర్పంచ్ లు ఆత్మహత్యలు చేసుకున్నారని హనుమంతరావు ఆవేదన చెందారు తాము అధికారంలో ఉన్నప్పుడు బకాయిపడిన బిల్లుల్ని చెల్లించకపోగా వాటి విడుదల కోసం ఇప్పుడు పోరాటం చేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీరాలు పలకడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయి ప్రతిపక్షంలో ఉన్నా కూడా బీఆర్ఎస్ నాయకులలో ఇసుమంత మార్పు రాకపోవడం విచారకరమన్నారు అనవసరమైన ప్రకటనలతో ప్రజలను గందరగోలంతో కూడిన పని చేసుకుంటూ పోతే సమాజంలో విలువలులేని వారు అవుతారనీ సర్పంచ్ లపై కేటీఆర్ వ్యాఖ్యలకు తీవ్రంగా ఖండించారు

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఖమ్మం ఆర్డీఓ



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

ప్రత్యేక ఓటర్ల సవరణ -2024 షెడ్యూలు పురస్కరించుకొని భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు రెండు రోజుల ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం లో భాగంగా శనివారం ఖమ్మం ఆర్డీఓ ,ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ గుంటుపల్లి గణేష్ మండలంలోని ముష్టికుంట్ల, బోనకల్, రావినూతల, కలకోట గ్రామాలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో బూత్ లెవల్ అధికారుల ద్వారా ఓటర్ల సవరణ నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్లైములు స్వీకరించినవి, విచారణ క్రమం, విధానమును గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు క్లైములు విచారణ విధానము పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పున్నం చందర్, ఎమ్మార్ఐ గుగులోతు లక్ష్మణ్, బిఎల్ఓ లు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ ప్రాజెక్టుల పై చర్చించిన మంత్రి పొంగులేటి

## - ప్రజాపాలన దరఖాస్తులు పరిశీలించి అర్హులకు ప్రభుత్వ పథకాల అమలు చేస్తాం

## - సమీక్ష సమావేశం లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం, (సూర్య బ్యూరో)**

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అభివృద్ధి పనులపై నియోజకవర్గాల వారీగా రెవిన్యూ , సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్షించారు.గత ప్రభుత్వంలో చేపట్టిన ప్రాజెక్టు పనులు,గత ప్రభుత్వ హామీలు వాటి స్టేటస్ పై అధికారులతో సమీక్ష చేశారు.ఇరిగేషన్ పై ప్రధానంగా దృష్టి సారించామనీడబుల్ బెడ్రూం స్కీమ్ సంబంధించి భారీగా బిల్స్ పెండింగ్ ఉన్నాయనీ మంత్రి పేర్కొన్నారు.మిషన్ భగీరథ, ఇరిగేషన్ ప్రాజెక్టులను ఎలా పూర్తి చేయాలో అధికారులతో చర్చించారు .ప్రజలకు ఏం కావాలో తెలుసుకోవడానికి ప్రజాపాలన దరఖాస్తులు తీసుకున్నామని,వాటి ఆధారంగా సంక్షేమ పథకాలు అందిస్తామని మంత్రి తెలిపారు.రు:75 కోట్ల నిధులు మేడారం జాతర కోసం కేటాయించామనిమరో 35 కోట్లు నిధులు విడుదల చేస్తామని తెలిపారు.స్వంత లాభం కోసం గత ప్రభుత్వం చేపట్టిన పనుల కొనసాగింపుపై నిర్ణయం తీసుకుంటామని,రాబోయే బడ్జెట్ లో వరంగల్ జిల్లాకి ఏం కావాలో పొందుపరుస్తామన్నారు.గత ప్రభుత్వంలో 59 జీవో ద్వారా ఆక్రమిచుకున్న భూములను పేదలకు ఇస్తామనిఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు ఏంకావాలో వాటి సాధనకు పనిచేస్తామని తెలిపారు. కాళోజీ కళా క్షేత్రం




పదేళ్ళయినా గత ప్రభుత్వం పూర్తి చేయలేద న్నారు.మేము సాధ్యమైనంత త్వరలో కాళోజీ క్షేత్రాన్ని పూర్తి చేస్తామనీ పే ర్కొన్నారు.అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్లను పూర్తి చేస ి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని,ప్రభుత్వ భూమి ఒక్క గజం కూడా వదలమని,ఎవరు ఆక్రమించిన వెనక్కి తీసుకుంటామమని పేర్కొన్నారు.

---

# ఖమ్మం పట్టణంలో ట్రాఫిక్ సమస్యను వెంటనే పరిష్కరించాలి

## - సిపిఐ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిఐకి వినతి పత్రం

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

జనవరి 20 ఖమ్మం నగరం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో రోజురోజుకి ట్రాఫిక్ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు ప్రధానంగా హాస్పిటల్స్ వల్ల ట్రాఫిక్ జామ్ అయితుంది ఫుట్ పాత్స్ అన్ని కబ్జాకు గురైంది బోర్డులు షాపుల వారు వాళ్లు ఉపయోగించుకుంటున్నారు సామాన్య ప్రజలు రోడ్డు మీద నడవాల్సి వస్తుంది సెల్లార్లన్నీ షాపులకు వినియోగించుకుంటున్నారు దీంతో పార్కింగ్ కి ప్లేస్ లేక రోడ్లపై వాహనాలు ఆపుతున్నారు ఎటువంటి పార్కింగ్ ప్లేస్ లేని వారికి పర్మిషన్ ఎలా ఇస్తున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం ప్రశ్నించారు షాపింగ్ మాల్ వారికి పార్కింగ్ ప్లేస్ లేదు ప్రధానంగా ప్రైవేట్ హాస్పిటల్స్ ఉన్న ప్రాంతాల్లో సామాన్య ప్రజలు నడిచి వెళ్లే పరిస్థితి కూడా లేదు ఎక్కడైనా ఒక నిమిషం బండి ఆగితే కిలోమీటర్ దూరం వరకు ట్రాఫిక్ జామ్ అవుతుంది అందుకోసమే అధికారులు ఫుట్ పాత్ లను ప్రజలు నడిచే విధంగా చూడాలని సెల్లార్లు పార్కింగ్ కు ఉపయోగపెట్టాలని పార్కింగ్ ప్లేస్ లేని మాల్స్ లకు హాస్పిటల్కు పరిమిషన్ ఇవ్వద్దని ప్రజలు ఇబ్బందులను గుర్తించి తక్షణమే




చర్యలు చేపట్టాలని పార్కింగ్ కోసం ప్రభుత్వ స్థలాలను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివరెడ్డి, త్రీ టౌన్ ఏరియా కార్యదర్శి నూనె శశిధర్, భూక్య రవీందర్, జ్వాలా నరసింహారావు డి.శేఖర్, ఎస్.కె రెహమాన్, ఎండి రహ్మాన్ డి. సురేష్ ఎండి హనీఫ్ తది తరులు పాల్గొన్నారు.

---

# శ్రీరాముని జీవితం మానవాళికి ఆదర్శం

## - శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర సత్తుపల్లి శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర సత్తుపల్లి శాఖ ఆధ్వర్యంలో సత్తుపల్లి, వేంసూరు మండలాల ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు శ్రీరాముని జీవితం మానవాళికి ఆదర్శం అనే అంశంపై వ్యాసరచన పోటీలు శనివారం నిర్వహించారు.ఈ పోటీలకు 8,9, 10 వ తరగతుల నుండి సుమారు 200 మంది పాల్గొన్నారు. పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ బహుమతులు విద్యార్థులు సాధించారు. మొదటి బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ వేంసూరు విద్యార్థిని జే మిత్ర,ద్వితీయ బహుమతి తుమ్మూరు జడ్.పి. హెచ్.ఎస్ విద్యార్థిని పి.కారుణ్య.తృతీయ బహుమతి టాలెంట్ ఇంగ్లీష్ మీడి యం స్కూల్ విద్యార్థిని షేక్. పర్వీన్.కన్సోలేషన్స్ బహు మతులు చైతన్య టెక్నో స్కూల్ నుండి లోహిత,వి.వి విద్యాలయం నుండి మనోజ్ఞనలు సాధించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి ఎన్ వి కృష్ణారెడ్డి, చింతల సుబ్బారావు , కోరుకొండ వెంకటేశ్వరరావు , జొన్నగడ్డ శ్రీనివాసరావు,అనుమోలు సతీష్, పాలకొల్లు శ్రీనివాస్, చింతాడ దాశరధి తదితరులు పాల్గొన్నారు.

---

# తమ్మినేని నిపరామర్శించిన మాజీమంత్రి పువ్వాడ



**ఖమ్మం సూర్యా ప్రతినిధి**

ఏఐజి హైదరాబాదు గచ్చిబౌలి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ను శనివారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పరామర్శించారు. ఆయనకు అందిస్తున్న వైద్య చికిత్సల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు త్వరగా కోలుకుని పూర్తి ఆరోగ్యవంతుడై రావాలని ధైర్యం చెప్పారు

# మోటార్ సైకిల్ ప్రమాదంలో బాధితురాలు సిఆర్పి ప్రమీలకు టిటిఎఫ్ ఆర్థిక సహాయం అందజేత

**సింగరేణి సూర్య**

**మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జనవరి 20) మండలంలో రిసోర్స్ సెంటర్లో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగి ప్రమీల గత 10 రోజుల క్రితం సింగరేణిలో ఎమ్మార్వో కార్యా లయం దగ్గర బైక్ యాక్సిడెంట్ జరిగింది.తీవ్ర గాయాలయ్యాయి.కాలు ప్యాక్చర్ కూడా అయినది.అసలే చాలీచాలని జీతంతో కుటుంబం గడుపుతున్న ప్రమీలకు.సింగరేణి మండల విద్యాశాఖ చలించిపోయింది.తనకు వైద్య ఖర్చులకోసం ముఖ్య నాయకులు సభ్యులు ద్వారా ఆర్థిక సహాయం వసూలు చేసి శనివారం టీఎస్ టీపీఎఫ్ సింగరేణి మండల విద్యాశాఖ శాఖ ఆధ్వర్యంలో తన స్వగృహంకు వెళ్లి ఓదార్చి టి ఎస్ టి టి ఎఫ్ సంఘం ద్వారా 14000 రూపాయలు ప్రమీలకు ఆర్థిక సహాయం అందించేటం జరిగింది.టిఎస్ టిటిఎఫ్ సంఘం ఎప్పుడూ ఉపాధ్యాయ సమస్యలే మీద కాకుండా సేవా కార్యక్రమంలో కూడా ఎప్పుడు ముందు ఉంటుంది.ఈ కార్యక్రమంలో సింగరేణి మండల విద్యాశాఖ అధికారి దుగ్గిల జయరాజు,టిఎస్ టి టిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బానోత్ శ్యామ్ లాల్,ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ మంగ్యా నాయక్,ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు కేలోత్ రాములు నాయక్, సింగరేణి మండల అధ్యక్షులు రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ అజ్మీర వీరు నాయక్ సింగరేణి మండల గౌరవ అధ్యక్షులు బానోత్ మంగీలాల్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత రమేష్ రెడ్డిని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు..



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

మండలంలోని గుర్వాయ గూడెం గ్రామానికీ చెందిన కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు నాగిరెడ్డి రమేష్ రెడ్డి ని కాంగ్రెస్ నేతలు పరామర్శించించారు. ఇటీవలే తీవ్ర జ్వరంతో బాధపడుతున్న రమేష్ రెడ్డికి జ్వరం తీవ్రత అధికమవడం, రక్తకణాలు పడిపోవడంతో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్ళి చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మొక్క శేఖర్ గౌడ్, మండల సీనియర్ నాయకులు పెండ్ర అంజయ్య, మంకెన వాసు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చీమలదారి గోపి, ముద్రబోయిన సత్యనారాయణ తదితరులు ఖమ్మం లోని ఆసుపత్రికి వెళ్ళి రమేష్ రెడ్డి ని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

# మై సిటీ మై హెరిటేజ్ వాక్ ఇన్ హైదరాబాద్



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి :ఇండోగోరిచ్, ఇంటర్ గ్లోబ్ ఫౌండేషన్ హైదరాబాద్ లోని కుతుబ్ షాహీలో తమ ఐదో హెరిటేజ్ వాక్ ను నిర్వహించాయి. మై సిటీ మై హెరిటేజ్' వాక్ పేరుతో మన దేశంలో వారసత్వం,సంస్కృతి ప్రాముఖ్యత గురించి అవగాహనను ప్రోత్సహిం చేందుకు నిర్వహించారు.ఈ సందర్భంగా ఇండిగో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పీటర్ ఎల్బర్స్ మాట్లాడుతూ.. హైదరాబాద్ ప్రధాన పర్యాటక కేంద్రంగా కలకాలం నిలిచిపోయే ఆర్కిటెక్చర్ అని అన్నారు. సాంకేతిక పురోగమనాలు,గొప్ప సాంస్కృతిక, సుందరమైన అందాలకు ప్రసిద్ధి చెందిందని చెప్పారు. ఇండిగో హైదరాబాదు 54 దేశీయ,13 అంతర్జాతీయ గమ్యస్థానాలకు కలుపుతోందన్నారు. తమ ఐదవ హెరిటేజ్ వాక్ ద్వారా కుతుబ్ షాహీ రాజవంశం, హైదరాబాద్ పట్టణం గొప్ప చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన ఈ మధ్యయుగ మైలురాళ్ల అన్వేషణ, పరిరక్షణకు సహకరించేందుకు తాముసంతోషిస్తు న్నామన్నారు .భారత్ లో ఎక్కువగా ఇష్టపడే పర్యాటకాన్ని బలోపేతం చేయడం,హైదరాబాద్ గొప్ప చరిత్రను ,సంస్కృతిని అందరికి చేరువ చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.



ఇంటర్ గ్లోబ్ ఫౌండేషన్ ఛైర్పర్సన్ రోహిణి భాటియా మాట్లాడుతూ ..ఈసారి హైదరాబాదులో మరో విజయవంతమైన హెరిటేజ్ వాక్ ను నిర్వహించడం చాలా ఆనందం గా ఉందన్నారు. కుతుబ్ షాహీ కాంప్లెక్స్ హైదరాబాద్ గొప్ప సాంస్కృతిక, ప్రకృతి అందాల ఆకర్షణీయమైన చారిత్రక నేపథ్యానికి ప్రతీక అని అన్నారు.తాము కుతుబ్ షాహీ సమాధులు ,సమానత్వ విగ్రహం గుండా వెళ్లే సమయంలో మన సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించే అవసరాన్ని గుర్తు చేసుకున్నామన్నారు. 'మై సిటీ మై హెరిటేజ్' ప్రచారం భారతదేశ సాంస్కృతిక, చారిత్రక సంపదను పెంపొందించేందుకు ఇంటర్బ్ ఫౌండేషన్ కృషి చేస్తోందన్నారు.ఈ హెరిటేజ్ వాక్ భారతదేశ నిర్మిత, సహజ వారసత్వాన్ని సంరక్షించడం ,ప్రోత్సహించడం అనే లక్ష్యంతో ముందుకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 'మై సిటీ మై హెరిటేజ్' నవంబర్ 2022లో ప్రారంభమైన విషయం తెలిసిందే. భారత్ లోని పది నగరాలలో విభిన్న వారసత్వం, సాంస్కృతిక అంశాలను అన్వేషిస్తూ.. డాక్యుమెంట్ చేస్తోంది. ఈ ప్రాజెక్ట్ లో భాగంగా రెండు వందల కంటే ఎక్కువసాంస్కృతిక ఆసక్తికర అంశాలు గుర్తించారు.కల్చరల్ మ్యాపింగ్ కథనాలు,సెల్ఫ్-గైడెడ్ ట్రైల్స్, లిస్టిల్స్, మ్యూజియం మ్యాపింగ్,కల్చరల్ క్యాలెండర్లు , ఫోటోగ్రఫీ మొదలైన వాటితో సహా అభివృద్ధి చేసిన మెటీరియల్ రూపంలో సేకరించారు. ప్రస్తుతం ప్రింట్,డిజిటల్ ఫార్మాట్లలో ప్రజలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## పరస్పర ఒప్పందాలు చేసుకున్న ఆర్బిట్ ఫ్లైట్ ట్రైనింగ్ సెంటర్, ఎంఎస్‌టి ఏవియేషన్ సంస్థలు



సోమాజిగూడ/మేజర్ న్యూస్ :హైదరబాద్ కి చెందిన ఆర్బిట్ ఫ్లైట్ ట్రైనింగ్ సెంటర్ మరియు ఆస్ట్రియా దేశానికి చెందిన ఎమ్ఎస్టీ ఏవియేషన్ సంస్థ పైలట్ శిక్షణకు సంబంధించి హైదరాబాద్ లో జరుగుతున్న వింగ్స్ ఇండియా 2024 ఎగ్జిబిషన్ లో ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా పైలట్ శిక్షణ కోసం ఎమ్ఎస్టీ ఏవియేషన్ సంస్థ మూడు అత్యాధునిక ఏ 320 నియో , బి737 మ్యాక్స్ 2024 ఎయిర్ ఫాక్స్ ఫుల్ ఫ్లైట్ సిమ్యులేటర్‌ల ట్రైనింగ్ సర్వీస్ లను ఆర్బిట్ ఫ్లైట్ ట్రైనింగ్ సెంటర్ కి అందిచనుంది.ఈ ఒప్పందంపై భాగస్వామ్యులైన ఆర్బిట్ ఫ్లైట్ ట్రైనింగ్ సెంటర్, డైరెక్టర్ కౌశిక్ మానేపల్లి మాట్లాడుతూ... ఆర్బిట్ ఫ్లైట్ ట్రైనింగ్ సెంటర్‌లో ఏ .ఎం.ఎస్.టి సహకారం ద్వారా మెరుగైన పైలట్ శిక్షణను అందిస్తూ దేశంలోనే అగ్రగామిగా నిలిచేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని ఆయన అన్నారు. సరికొత్త అనుకరణ సాంకేతికతతో దాని శిక్షణా సౌకర్యాలను మెరుగుపరచడానికి ఆర్బిట్ యొక్క మిషన్‌లో ఒక పెద్ద పురోగతిని సూచిస్తుందని తెలిపారు. ఈ సంధర్భంగా ఇరు సంస్థలు తమ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు.

# టీఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు ప్రమాద బీమా పెంపు

## రూ.1.12 కోట్ల వరకు బీమా వర్తింపు.. యూబీఐతో టీఎస్ ఆర్టీసీ ఒప్పందం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తమ ఉద్యోగులకు ప్రమాద బీమా పెంపుపై యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(యూబీఐ)తో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ ఆర్టీసీ) ఒక ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ప్రకారం.. రూ.40 లక్షల నుంచి రూ. ఒక కోటికి ప్రమాద బీమా పెరిగింది. హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో శనివారం ప్రమాద బీమా పెంపుపై టీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్, ఐపీఎస్, యూబీఐ సీజీఎం అండ్ జోనల్ హెడ్ భాస్కర్ రావులు ఈ మేరకు ఒప్పందం చేసుకున్నారు. రోడ్డు ప్రమాదాల్లో అకాల మరణం చెందిన, శాశ్వతంగా దివ్యాంగులైన సిబ్బందికి ఈ ప్రమాద బీమా వర్తించనుంది. యూబీఐ సూపర్ శాలరీ సేవింగ్ అకౌంట్(యూఎస్ఎస్ఏ) కింద రూ.కోటి ప్రమాద బీమాను అందించనున్నారు. రూపే కార్డు ద్వారా మరో రూ.12 లక్షల వరకు బీమా వర్తిస్తుంది. ఎలాంటి ప్రీమియం చెల్లించకుండానే మొత్తంగా రూ.1.12 కోట్ల వరకు ప్రమాద బీమాను యూబీఐ సహకారంతో బాధిత కుటుంబాలకు సంస్థ అందించనుంది. ఫిబ్రవరి 1 వ తేది నుంచి ఈ ప్రమాద బీమా అమల్లోకి వస్తుంది. ఈ సందర్భంగా సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ మాట్లాడుతూ.. ఎలాంటి ప్రీమియం చెల్లింపు లేకుండా రూ.1.12 కోట్ల వరకు ప్రమాద బీమాను పెంచడం శుభపరిణామన్నారు. రోడ్డు ప్రమాదాల్లో అకాల మరణం చెందిన, శాశ్వతంగా దివ్యాంగులైన సిబ్బంది కుటుంబాలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రమాద బీమాను పెంచాలని కోరగానే అంగీకరించిన యూబీఐ ఉన్నతాధికారులలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రమాద బీమా పెంపు అంశాన్ని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారని, ఇది సిబ్బందికి ఎంతో మేలు చేకూరుస్తుందని అభిప్రాయపడ్డారని చెప్పారు. యూబీఐ సూపర్ శాలరీ సేవింగ్ అకౌంట్ కింద రోడ్డు ప్రమాదాల్లో మరణించిన 12 మంది సిబ్బంది కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.40 లక్షల చొప్పున అందజేశామని తెలిపారు. గతంలో శాలరీ శ్లాబులతో ప్రమాద బీమా ఇచ్చేవారని, ఈ కొత్త ఒప్పందంలో శాలరీ శ్లాబులతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క సిబ్బందికి రూ.ఒక కోటి ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు. రూపే కార్డు ఉంటే మరో రూ.12 లక్షల బీమా అందుతుందని వివరించారు. సిబ్బంది, ఉద్యోగుల శాలరీ అకౌంట్స్‌ను రెండేళ్ల క్రితం యూబీఐకి టీఎస్ ఆర్టీసీ యాజమాన్యం మార్చిందని, ఈ ఖాతా ద్వారా ఉచిత ప్రమాద బీమా సౌకర్యం ఉందని చెప్పారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయే కుటుంబ సభ్యులకు సంస్థ అండగా నిలుస్తోందని, వారు ఆత్మ స్థైర్యం, ధైర్యం కోల్పోకుండా ఉండేందుకు బాధిత కుటుంబానికి ఈ ఉచిత ప్రమాద బీమా ఆసరాగా నిలుస్తుందన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి సంస్థ అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు గుర్తు చేశారు. యూబీఐ ఉచిత ప్రమాద బీమాపై సిబ్బందికి అవగాహన కల్పించాలని, యూఎస్ఎస్ఏ ఖాతాలో ఉందో.. లేదో చెక్ చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రూపే సెలక్ట్ కార్డును తీసుకుని, దానితో లావాదేవీలు చేసుకోవాలని, అప్పుడే రూ.12 లక్షల ప్రమాద బీమాను పొందగలుగుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీవోవో డాక్టర్ వి.రవిందర్, ఈడీలు ఎస్.కృష్ణకాంత్, పీవీ మునిశేఖర్, వినోద్ కుమార్, వెంకటేశ్వర్లు, ఫైనాన్స్ అడ్వైజర్ విజయ పుష్ప, సీపీఎం ఉషాదేవి, యూబీఐ జనరల్ మేనేజర్ కృష్ణన్, డిప్యూటీ జోనల్ హెడ్‌లు రవి కుమార్, అర్వింద్ కుమార్, సికింద్రాబాద్ రీజినల్ హెడ్ అరుణ్ కుమార్ తో పాటు టీఎస్ఆర్టీసీ హెచ్‌వోడీలు, తదితర అధికారులు పాల్గొన్నారు.



## గన్‌ఫౌండ్రి డివిజన్‌లోని ఉమెన్స్ కాలేజీలో పోలింగ్ బూత్‌ను పరిశీలించిన డిఎంసి బాలయ్య



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా గోషామహల్ నియోజకవర్గం గన్‌ఫౌండ్రి డివిజన్‌లోని ఉమెన్స్ కాలేజీలోగల బూత్ నెం.81,82,83 కేంద్రాలను గోషామహల్ సర్కిల్-14 డి.ఎం.సి. బాలయ్య, సూపర్‌వైజర్ నవీన్,గోపికృష్ణ,స్వప్న,సుజాత బూత్‌స్థాయి లెవల్ అధికారులు పాల్గొని పోలింగ్ బూత్‌లను ప్రత్యేకంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గోషామహల్ నియోజకవర్గం సీనియర్ నాయకుడు బద్దం సతీష్‌గౌడ్ ప్రత్యేకంగా డి.ఎం.సి.కి ఇక్కడి సమస్యలను వివరించారు.

## తనికెళ్ళ భరణికి బాపు పురస్కారం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ - సినీ నటుడు తనికెళ్ళ భరణి కి సినీదర్శకుడు చిత్రకారుడు బావు పురస్కారాన్ని త్యాగరాయ గానసభ లో ప్రదానం చేసారు.బావు 90వ జయంతి ని కళా నిలయం సంస్థ ఏ.సురేందర్ /పుష్పలత నిర్వహించారు.సంక్రాంతిని పురస్కరించుకుని సంక్రాంతి సుందరి శీర్షికన రాగ రంజని అశ్వినీ కులకర్ణి ప్రియాంక దీప్తి శ్రీ లను సత్కరించారు.సుమారు 17మంది చిత్రకారులకు సత్కరించి సర్టిఫికెట్స్ అవార్డులను ప్రదానం చేశారు.జై ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లోకి బాలల పేర్లను చిత్రాలను నమోదు చేయడం విశేషం.విజయ బాబు ఓలేటి పార్వతీశం తదితరులు అతిథులుగా హాజరయ్యారు.

## రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం రూపొందించిన క్యాలండర్‌ను ఆవిష్కరించిన రాష్ట్ర బిసి మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ నాయీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర బి.సి. శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ,కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరి శంకర్ చేతులమీదుగా క్యాలందర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ నాయీ ప్రత్యేకంగా రాష్ట్రంలో నాయీ బ్రాహ్మణ కులస్థులు ఏదుర్కొంటున్న పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అందజేశారు. అందుకు రాష్ట్ర మంత్రి వెంటనే సానుకూలంగా స్పందించి, నాయీ బ్రాహ్మణ కులస్థులు ఏదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు తనవంతు బాధ్యతగా కృషి చేస్తానని తగిన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యు. రాములు,రాష్ట్ర సలహాదారులు కోట్ల రామకృష్ణ,రాష్ట్ర కోశాధికారి శివకుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరి రమేష్ కోడిచెర్ల తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి నుండి మమల్ని కాపాడండి

## - ఎం.ఎల్.ఏ డా.మట్టా కు వినతి పత్రం అందించిన కిష్టారం అంబేద్కర్ కాలనీ వాసులు

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి నుండి వెలువడుతున్న దుమ్ముతొ తమ జీవితాలు బుగ్గవుతున్నాయని తమను సింగరేణి కోరల నుండి కాపాడమని ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయికి మొర పెట్టుకున్నారు కిష్టారం అంబేద్కర్ కాలనీ వాసులు.మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీకి అతి చేరువుగా నిర్మించిన సైలో బంకర్ (ట్రైన్ లోడింగ్ పాయింట్) నుండి వెలువడే బొగ్గు దుమారం కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న కాలనీవాసులు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ను కలిసి తమగోడు వెళ్లబుచ్చారు.కాలుష్యంతో కాలనీలోని చాలా మంది శ్వాసకోశ వ్యాధులు, లివర్ ఇన్ఫెక్షన్, చర్మవ్యాధులతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, త్వరితగతిన సింగరేణి యాజమాన్యంతో చర్చించి కాలుష్య నివారణ చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే యాజమాన్యంతో మాట్లాడి కాలుష్య నివారణకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మారోజు శ్రీను, మారోజు నాగేశ్వరరావు, వేము సందీప్, పాలకుర్తి ప్రభుదాస్, కొండా నాగరత్నం, పాలకుర్తి రజిని, వాడపల్లి నాగమణి, జంగం సుగుణ, మారోజు రమేష్, కోటిరెడ్డి, వాడపల్లి సుందర్ రావు, పాలకుర్తి రాకేష్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఎస్ ఎం సి ఎన్నికకు నోటీస్ విడుదల

## -విద్యార్థుల తల్లిదండ్రుల జాబితా ప్రదర్శన



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

పాఠశాల యాజమాన్య కమిటి ఎన్నికకు సంబంధించి శనివారం అన్ని ప్రభుత్వ పాఠశాలలో నోటీస్ ను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విడుదల చేశారు.ఈ నెల 29 న ఎన్నికలు నిర్వహించనున్నట్లు నోటీస్ లో పేర్కొన్నారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పాఠశాల ఆవరణలో యస్యంసీ కమిటి ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు నోటీస్ విడుదల చేశారు.ప్రతీ తరగతి నుంచి ముగ్గురు సభ్యులను ఎన్నిక చేసుకోవాలి.వారిలో చైర్మన్, వైస్ చైర్మన్,ఎక్స్ అఫిషియో సభ్యులు,కో-ఆప్షన్ సభ్యుల ను ఎన్నుకోవాల్సి ఉంటుంది.పాఠశాల నోటీస్ బోర్డు లో విద్యార్థుల తల్లిదండ్రుల జాబితా ను ప్రకటించారు.నోటీస్ బోర్డులో పేరు ఉన్న వారు మాత్రమే ఓటుహక్కు కలిగిన వారని ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకటించారు.

# ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం, (సూర్య బ్యూరో )**

ఫోటో ఎలక్టోరల్ రోల్ స్పెషల్ సమ్మరి రివిజన్ లో భాగంగా శని, ఆదివారాల్లో నిర్వహించే ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టర్ నగరంలోని రోటరీనగర్ జెడ్పి హైస్కూల్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలు ప్రతి పోలింగ్ కేంద్రాల్లో చేపడతామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బూత్ లెవల్ అధికారులు ఉదయం 10.00 గంటల నుండి డ్రాఫ్ట్ ఫోటో ఓటర్ లిస్ట్, ఫారం 6,7,8 లతో అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. అట్టి కేంద్రానికి వెళ్లి, తమ ఓటు నమోదయి వుందో లేదో చూసుకొని, ఒకవేళ లేకుంటే వెంటనే నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ స్వామి, బి.ఎల్.ఓ లు తదితరులు పాల్గొన్నారు.



# గ్రీన్ ఫీల్డ్ హైవే వంతెననాసిరకం సిమెంట్ వాడటంవల్లే కూలింది



**వైరాసూర్యమేజర్ న్యూస్::**

వైరాసూ వైరా మండలం సోమవారం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే ను నేషనల్ హైవే అథారిటీ ఆధ్వర్యంలో 772.11 కోట్లతో 33వ కిలోమీటర్ వద్ద నిర్మించితలపెట్టిన దేవరపల్లి ఖమ్మం రహదారి వద్దహై లెవెల్ వంతెన నిర్మాణానికి పెట్టిన సెంట్రింగు గురువారం కూలిపోయిన ఘటనపై అధికారుల పైన చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు సి వై పుల్లయ్య, పార్టీ వైరా డివిజన కార్యదర్శి కే అర్జున్ రావు, పార్టీ మండల కార్యదర్శి ఎలదండి బాబు. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 20 అడుగుల ఎత్తులో నిర్మిస్తున్న అండర్పాస్ వంతెన నాణ్యమైన సెంట్రింగ్ ఏర్పాటు చేయకపోవడం వల్లనే ప్రమాదం జరిగిందని వారు తెలిపారు. ఈ ప్రమాదంలో ఐదుగురు కూలీలు గాయపడ్డారని వారికి తగిన వైద్యం చేయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ వంతెన నిర్మాణానికి ఉపయోగిస్తున్న సిమెంటు బొగ్గు గ్యాస్ ట్యాంకర్లు లారీలు వేలాదిగా తిరుగుతున్నాయని వంతెనకు కనీసం నీళ్లు కూడా చల్లడం లేదని, అందువలన నాణ్యత లోపించి కూలిపోయి బ్రిడ్జి దెబ్బ తిన్నదని వారు తెలిపారు. నాణ్యత లోపాల పైన వెంటనే విచారణ నియమించి తగిన చర్యలు తీసుకోవాలని వారుడిమాండ్ చేశారు.

కార్మిక చట్టాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి

# నామ అంటేనే అభివృద్ధి

## -నామ బడుగు బలహీన వర్గాలు, పేదల పెన్నిధి, -నామ ను మళ్లీ గెలిపించుకుందాం
## -నామ ను మళ్లీ గెలిపించుకోవడం ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లా మరింత అభివృద్ధి
## -ఎంపీ గా, ట్రస్టీ గా విస్తృతమైన సేవలు
## - కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని రుద్రంపూర్, గౌతమ్ పూర్ లో నామ ముత్తయ్య ట్రస్ట్ నేతృత్వంలో ఆటో డ్రైవర్లకు పెద్ద ఎత్తున ఖాకీ చొక్కాలు పంపిణీ

**ఖమ్మం / భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 20 :**

ఎంపీ నామ అంటేనే అభివృద్ధి కి చిరునామా అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ నేతృత్వంలో కొత్తగూడెం నియోజవర్గం పరిధిలోని రుద్రంపూర్, గౌతంపూర్ ఆటో అడ్డాలో శనివారం ఆటో డ్రైవర్లకు పెద్ద ఎత్తున ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. పార్టీ బాధ్యులు చేతుల మీదుగా ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా వాణిని పార్లమెంట్ లో బలంగా వినిపిస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి పెద్ద ఎత్తున కృషి చేసిన నామ నాగేశ్వరరావు ను రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. ఒక వైపు ఎంపీ గా , మరో వైపు నామ ముత్తయ్య ట్రస్ట్ నుంచి భారీగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కి కృషి చేస్తున్నారని అన్నారు. నామ నాగేశ్వరరావు ను మళ్లీ గెలిపించుకోవడం ద్వారామరింత అభివృద్ధికి అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ చుంచుపల్లి మండల అధ్యక్షులు ఎండీ ఉమర్ , పార్టీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు సంకుబాపన అనుదీప్, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు , పార్టీ నాయకులు, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు గుగులోత్ కృష్ణ , నాయకులు రవీందర్, గూడెల్లి యాకయ్య, మామిడి రాజేశ్వరరావు, బుచ్చయ్య, పాటి సుధాకర్, ఆటో యూనియన్ అధ్యక్షులు రవిగౌడ్, పిట్టల రవి, గౌస్, మైలా మురళి, బైరబోయిన రాజు, ఫయ్యాజ్, రంజిత్, మాచర్ల ప్రదీప్, రాకేష్, చొప్పరి సతీష్, రమేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



# బాలలను పని లో పెట్టుకుంటే కఠినమైన చర్యలు

## -కార్మిక శాఖ సహాయ అధికారి వెంగమాంబ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

బాల కార్మికులను పని లో పెట్టకుంటే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఖమ్మం కార్మిక శాఖ సహాయ అధికారి వెంగమాంబ హెచ్చరించారు. మండల కేంద్రంలో శనివారం పలు దుకాణాలలో తనిఖీలు చేశారు. దుకాణ యాజమానులకు హెచ్చరికలు జారీ చేశారు. గోకినేపల్లి,గంధసిరి గ్రామాలకు చెందిన ఇరువురు బాలకార్మికులు దుకాణాలలో పని చేస్తుండగా ప్రత్యక్షంగా పట్టుకున్నారు.కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...18 ఏళ్ల లోపు బాల,బాలికలను పనిలో పెట్టుకుంటే తమకు సమాచారం ఇవ్వాలని అన్నారు.ఆపరేషన్ స్మైల్10 ద్వారా విస్తృతంగా తనిఖీలు చేశారు.ఈ నెలలో 6 కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.ప్రతీ దుకాణం వద్ద మా దుకాణంలో బాల కార్మికులు లేరని బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.నిబంధనలకు ఉలంఘించి బాల కార్మికులను పని లో పెట్టుకుంటే జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. కార్మిక చట్టాలను ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీసులు చైల్డ్ లైన్ డి సి టి ఓ కోఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు.